18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 20 జనవరి 2025
పేజీలు : 10

## కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19) : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మిగతా 4లో

# జన సంద్రాన్ని తలపిస్తున్న చందన చెరువు

### తెలంగాణ రాబిన్ హుడ్ సుపరిచితుడు పండగల సాయన్న విగ్రహావిష్కరణ

- తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న.. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే సబితా రెడ్డి
- నిరుపేద ప్రజల కడుపు నింపిన పోరాట యోధుడు పండగల సాయన్న..అందెల
- 12మెట్ల కిన్నెర పై విరోచితంగా గానం చేసిన పండగ సాయన్న... ప్రజా ప్రతినిధులు,కమిటీ సభ్యులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): భారత స్వతంత్రోద్యమ నిజం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు ఉద్యమాలు ఒక సమాంతర చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖిం చద గిన మహా యోధుడు పండుగల సాయన్న విగ్రహా విష్కరణలో చందన చెరువు కట్టపై పరిసరాలు జన సంద్రాన్ని తల్పిస్తున్నట్లు కనిపి స్తుందని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి నియోజ కవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజ కవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ చందన చెరువు కట్టపై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మిగతా 2లో

## బంగారు భవిష్యత్తుకు
# సెల్ ఫోన్ సంకెళ్లు

- గంటల తరబడి సోషల్ మీడియాకి అంకితమవుతున్న చిన్నారుల భవిష్యత్తు
- కాలాన్ని వృథా చేస్తూ లక్ష్యాన్ని మరిచిపోతున్న వైనం
- మంచి చెడు ఆలోచించకుండా పోస్టుల షేరింగ్లపైన దృష్టి
- పిల్లల్ని తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలి
- ఆధునికత తెచ్చిపెట్టిన అరుదైన బలహీనత



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 19) :** నేటి ఆధునిక యుగంలో సమాచార విప్లవాన్ని సృష్టించిన మాధ్యమాలే జీవితాలను నాశనం చేసేందుకు కారణమవుతున్నాయి. ఈతరం సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారడంపై మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామాజిక సాధనలకు బానిసవుతున్న యువత రోజంతా భోజనం లేకున్నా భరించగలుగుతున్నారు. మిగతా 3లో

# క్యాన్సర్ వస్తే ఆందోళన చెందొద్దు

### క్యాన్సర్ అవగాహన సదస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) క్యాన్సర్ బారిన పడినవారు ఆందోళన చెందకుండా ధైర్యంతో చికిత్స చేయించుకుంటే తగ్గుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎలాంటి వ్యాధులకు అయినా ధైర్యమే సగం బలమని ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురం లోని మార్కండేయ భవన్లో కిమ్స్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం అధిపతి మధు దేవరశెట్టి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో చాలామంది యువత మద్యం అధికంగా సేవిస్తున్నారని అన్నారు. అధికమద్యం సేవించడం, సిగిరెట్లు తాగడం, గుట్కాలు తినడం ఇలాంటి అలవాట్లు అన్ని క్యాన్సర్ కారకాలని వైద్యులు చెబుతున్న పెడచెవిన పెడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మిగతా 2లో

# 20లోగా క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలి


### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 19)ః వికారాబాద్, పూడూర్ మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం పరిశీలించారు. వికారాబాద్ మండలం,పూడూర్ మండలం, పూడూర్, ధన్నారం గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీ డి ఓ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# జన సంద్రాన్ని తలపిస్తున్న చందన చెరువు






**మొదటిపేజీ తరువాయి...** నూతనంగా ఏర్పాటు చేసినటు వంటి పండుగ సాయన్న విగ్రహ విష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులు చేవెళ్ల పార్లమెంటు సభ్యులు బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్థానిక ప్రజా నేతలు పలువురు నాయకులు కమిటీ సభ్యులు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ... చందన చెరువు కట్టపై పరిసరాలు జన సందోహాన్ని తలపిస్తున్నాయని అన్నారు. పండుగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించే తత్వం కలిగి ఉండాలని పండుగ సాయన్న జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా అందించాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా పండుగ సాయన్న విగ్రహానికి పూలం మాల వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న నిత్యం పేద ప్రజల కోసం ఆలోచించేవాడని రజాకార్ల అన్యాయాలను ఎదిరించి నిలిచి ప్రతి ఒక్కరికి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచాడు అని గుర్తు చేశారు. అందెల శ్రీరాములు మాట్లాడుతూ... నిరుపేద ప్రజలకు కడుపు నింపిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండుగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపే పండుగ వాతావరణాన్నీ తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్నకు పండుగ సాయన్న అని పేరు వచ్చిందని అన్నారు. ముదిరాజ్ కమిటీ సభ్యులతో పాటు పలువురు మాట్లాడుతూ.... ఆనాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి వారిని ఎదిరించి తన సొంత సైన్యాన్ని స్థాపించుకొని పోరాడిన పోరాట యోధుడని అలనాటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్ తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పండుగ సాయన్న కథను నేటికీ దర్శనం మొదలయ్య వంటి భిక్షుక గాయకులు 12 మెట్లు కిన్నెర పై విరోచితంగా గానం చేస్తారని తెలిపారు. ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. కానీ ఆధిపత్యంశక్తులైన దేశముఖ్ లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత పండగ సాయన్న ను చంపించారని చరిత్ర తెలుపుతుందన్నారు. పండగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముదిరాజ్ కమిటీ సభ్యులు విచ్చేసిన అతిథులకు శాలువాతో ఘనంగా సత్కరించి బహుకరించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీవారి ముద్రాజ్, నీలం మధు ముదిరాజ్, బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బి ఎం సి మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి, ఎంఎంసీ మేయర్ దుర్గ దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఎం ఎం సి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శివ శంకర్ ముదిరాజ్, సభాధ్యక్షులు దయానంద్ ముదిరాజ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, చైర్మన్, వైస్ చైర్మన్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ ఒకటి రెండు అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముదిరాజ్ సోదరులు మహిళలు యువకులు అభిమానులు కాలనీవాసులుతదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలి

## గుమ్మల్ల సీతారాం రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం : చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం





మొయినాబాద్ మేజర్ న్యూస్ : గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు.మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెంగిన బీ జె పీ మండల కార్యదర్శి గుమ్మ ల్ల సీతారాం రెడ్డి %+ూ= ూ్రూా ూాజుూూ×ూచీ%–3(సురంగల్ ప్రీమియర్ లీగ్).క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 6 క్రికెట్ జట్లు. పాల్గొనగా అందులో ఫైనల్ మ్యాచ్ కు చేరుకున్న హైదరాబాద్ జట్టు, గుజరాత్ జట్టు హెూరా హెూరీగా తలపడగా హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి సాధించారు, గుజరాత్ జట్టు రెండో స్థానంలో నిలబడి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర నాయకులు సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి ,బీ జె పీ మండల అధ్యక్షులు మాదపురం శ్రీకాంత్ చేతుల మీదుగా విజేత జట్టు కెప్టెన్ ఎన్ మహేష్ రెడ్డి కి రు. 20వేల నగదు బహుమతి షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టు కెప్టెన్ బోర్ర సందీప్ కు రూ. పదివేలు నగదు షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత చాలా ఉందని తమ సమయాన్ని వృధా చేయకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని చెప్పారు. క్రీడారంగంలో రాణిస్తే యువతకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. యువత. చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో బీజేపీ కోశాధికారి ప్రభు యాదవ్, బీజేవైయం సెల్ కన్వీనర్ ప్రశాంత్ గౌడ్, వినయ్ రెడ్డి, రాజుయాదవ్, బొర్ర జగన్, నారంరెడ్డి, గౌతమ్ రెడ్డి,శేఖర్ చారి, అంజన్ కుమార్,,జ్ఞానేశ్వర్,బ్యాగరీ వినోద కుమార్,కరూళ్ళ కన్నా, కె కిట్టు, మేకల మల్లేష్ యాదవ్, ఎర్రోళ్ల అనిల్,నిర్దులా ప్రశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆతిఫ్, ఆదిల్, ఈగ సాయి రెడ్డి, మల్లేష్ గౌడ్, సందీప్ రెడ్డి, ఎర్రోళ్ల రామచందర్, పవన్ రెడ్డి, అంజియదవ్,దురేష్ యాదవ్, శంభు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు

## –మండలంలో బీజేపీని పటిష్ఠపర్చాలి –శేరి నర్సింగ్ రావు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) ః బీజేపీ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను పార్టీ గుర్తించి తగిన పదవులు ఇస్తుందని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు శేరి నర్సింగ్ రావు అన్నారు. చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన అత్తెల్లి అనంత్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో బీజేపీ పార్టీని మరింత పటిష్టపర్చాలని, రాజకీయాల్లో యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. యువత బీజేపీ వైపు ఉన్నారని, బీజేపీ పార్టీ యువతను ప్రోత్సాహిస్తూ యువతకు పార్టీ పగ్గాలు అప్పగించడం అభినందనీయమన్నారు. మోడీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈసమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు అత్తెల్లి విఠల్‌రెడ్డి, నాయకులు చేగూరి ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్గారి భార్గవ్‌రెడ్డి, జయసింహారెడ్డి, విష్ణు, మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్యాన్సర్ వస్తే ఆందోళన చెందొద్దు

**మొదటిపేజీ తరువాయి...** ప్రతిరోజు ఉదయం వ్యాయామాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. అయితే ఎంత జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ అప్పుడప్పుడు వ్యక్తులకు వ్యాధులు ప్రబలడం సహజమేనని చెప్పారు. అలాంటి సమయంలో అనవసర ఆందోళన చెందకుండా ధైర్యంతో తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. ఎంతటి వ్యాధినైనా ధైర్యంతో ఎదుర్కోవచ్చని, సగం చికిత్సల పనిచేస్తుందని వివరించారు. కిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు మధు దేవరశెట్టి మాట్లాడుతూ సరైన అవగాహన లేక చాలామంది క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ దరిచేరకుండా జీవించొచ్చు అన్నారు. హైదరాబాద్ నగరం ఎలాంటి క్యాన్సర్లు నైనా తగ్గించే అధునాతన వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ కు ఆందోళన చెందేవారని ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. అయితే క్యాన్సర్ బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే, దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా కిమ్స్ వైద్యులు స్థానికులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ అన్వర్ అహ్మద్, డాక్టర్ కార్తీక్, ధనుంజయ్, గంజి వెంకటేష్, సరికొండ వెంకటేష్, మస్న వెంకటేష్, టి ప్రేమ్ గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వైద్య సంస్థలు ప్రజాసేవకై అంకితం కావాలి

★మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందన చెరువు సమీపంలో ఉచితంగా నిర్వహించిన సృష్టి ఆక్యుపంచర్ అండ్ నేచరోపతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అన్ని కార్పొరేట్ వైద్య సంస్థలన్నీ ప్రజల అవసరాల కోసం ప్రజల అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు దోహదపడాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, సిద్ధాల లావణ్య, అర్కల భూపాల్ రెడ్డి, దిప్ లాల్ చౌహన్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, పద్మ అంజయ్య, రేఖ లక్ష్మణ్ ముద్రాజ్, కార్పొరేషన్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు నాయకులు మహిళా నాయకురాలు పార్టీ కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): బాలాపూర్ మండల కురుమ సంఘం సర్వసభ్య సమావేశంలో కమిటీకి ఎన్నికైన పదాధికారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం బాలాపూర్ మండల నూతన కమిటీ కీ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు క్రిష్ణగారిని సదానంద్ కురుమ రంగారెడ్డి జిల్లా కురుమ అధ్యక్షులు సిద్దాల దశరథ సమక్షంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి అధ్యక్షతగా ఇక్కెం సత్యనారాయణ కురుమ వహించారు. నూతన అధ్యక్షులు ఇక్కే సత్యనారాయణ కురుమ, ఉపాధ్యక్షులు ఆర్ల శంకర్ కురుమ, రావుల మల్లేష్ కురుమ, నారి సత్యనారాయణ కురుమ, గుండ్ల శ్రీశైలం కురుమ లతో నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి దొడ్డి మల్లికార్జున్ కురుమ కార్యదర్శులు చిన్నగి రమేష్ కురుమ, ఇమిడి బాబు కురుమ,ఇక్కే శ్రీనివాస్ కురుమ, దండు యాదగిరి కురుమ, బోర్ర ప్రభాకర్ కురుమ, దేవునూరి పూర్ణచందర్ కురుమ, కోశాధికారి సిద్దాల జగదీష్ కురుమ, సలహాదారులు దడిగా అయిలయ్య కురుమ, కాడారి పెద్దయ్య కురుమ, చిత్త పురం సత్తయ్య, మేకల బాబు, బీరప్ప నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తుకు... సెల్ ఫోన్ సంకెళ్లు

మొదటిపేజీ తరువాయి... కానీ.. ఐదు నిమిషాలు ఇంటర్నెట్ అందుబాటులో లేకుంటే అసహానికి గురవుతున్నారంటే పరిస్థితి. ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నేటితరం యువతకు సెల్ ఫోన్ సంకెళ్లు వేస్తోంది. యువతలో ఆధునికత అరుదైన రుగ్మతను తెచ్చిపెట్టింది. యువతరంపై స్మార్ట్ ఫోన్ ప్రభావం ఎక్కువగా పడుతుంది. ఫలితంగా యువత పలు సమస్యలను ఎదుర్కొంటుంది. టీనేజ్‌లో యవ్వనంలోనే వినూత్న ఆలోచనలు సృజనాత్మకతను వెలికితీస్తాయి. ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్ ఇలా పేరు ఏదేమైతేనే ఏదో ఒక మాధ్యమం లోనే యువత మాట్లాడుకుంటుంది. దీన్ని అధిగమించకుంటే కెరీర్ కే ముప్పు వాటిల్లే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి..

**మాటే మంత్రం :**

మాట మంత్రం లాంటిది. అది మనిషిని కదిలిస్తుంది. అందులో యువతను మరింత ఆలోచింపచేస్తుంది. అంతటి విలువైన మాట ఇప్పుడు మనుషుల మధ్య దూరమైంది. ఒకప్పుడు ఇద్దరు స్నేహితులు కలిస్తే కుశల ప్రశ్నలతో మొదలై కుటుంబ విషయాల వరకు అన్ని మనసు విప్పి మాట్లాడుకునే వారు. ఇప్పుడు సంస్కృతి లేదు. అంత సామాజిక మధ్యమాల మధ్య గోల చోటు చేసుకుంటుంన్నారు. మొబైల్ ఫోన్ తెచ్చిన బలహీనత పలు ఇబ్బందులు అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. మొబైల్ ఫోన్ లేకుండా ఉండలేం అనే భయాన్ని (నోమే ఫోబియా) లాంటిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ముఖ్యంగా యువతే ఎక్కువగా ఉండటం గమనార్హం. మొబైల్ ఫోన్ ప్రధాన సమాచార మాధ్యమంగా మారిన తర్వాత సహజంగానే ఈ బలహీనత కూడా పెరుగుతుంది.

**ఇంట్లో కనబడని సందడి :**

ఉమ్మడి కుటుంబం భారతీయుల ప్రత్యేకం.



ఒకప్పుడు రాత్రి భోజనాలయ్యాక అంతా ఓచోట కూర్చుని కబుర్లు చెప్పుకునేవారు. ఇంట్లో నలుగురు ఉన్నా ఇల్లంతా సందడిగా కనిపించేది. ఇప్పుడు నలుగురు ఉన్నచోట కూడా మౌనం రాజ్యమేలుతుంది. చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే ఎవరి లోకంలో వారు తేలియాడుతున్నారు. యువతకు లైకులు, కామెంట్లు, టెక్స్ట్ లే జీవితంగా మారిపోయింది.

**అతివినియోగం అనార్థం :**

మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించకుంటే లేనిపోని ఇబ్బందులు తప్పవు. అవసరం లేకున్నా మితిమీరిన పోకడలకు లోనవుతున్న వారు వివిధ షేర్లతో వాట్సాప్ బృందాలను రూపొందించుకుంటున్నారు. కార్యాలయాల్లో పనిచేసే మహిళలు లేక పురుషులు పెటై వాట్సాప్ మెసేజ్లు వారి భార్య లేక భర్త చూసినప్పుడు అనుమానాలకు బీజంపడే అవకాశాలు ఉన్నాయి. మొబైల్ ఫోన్ అదే పనిగా వినియోగించడం వల్ల యువతలో దృష్టి లోపాలు వచ్చే అవకాశం ఉంది.

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి :**

పిల్లలు నిత్యం ల్యాబ్ టాప్, సెల్ ఫోన్లు, ట్యాబ్లతో గడుపుతుంటారు. ఆ సమయంలో ఇబ్బంది కలిగిస్తే కోపంతో ఊగిపోతారు. చదువును సైతం నిర్లక్ష్యం చేయరు. కొంతమంది తల్లిదండ్రులను కూడా ఎదిరిస్తారు. చాలామంది విజ్ఞానం కోసం వినియోగించుకోకుండా, కొత్త స్నేహం కోసం వెతుకుతున్నారు.ఇలాంటి వారి పట్ల తల్లిదండ్రులు అమాంతంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సెల్ ఫోన్ వల్ల కలిగే బలహీనత లక్షణాలు :**

- ఉదయం లేవగానే ఫోన్ చెక్ చేసుకోవడం
- ఫోన్ మోగకపోయినా మోగుతున్న భావన కలిగి ఆతృతపడడం
- చేతిలో ఫోన్ లేక పోతే బోర్ గా ఫీల్ అవ్వడం
- ఫోన్ కనిపించకుంటే కంగారు పడిపోవడం
- ఏకాగ్రత లోపం సృజనాత్మకత తగ్గిపోవడం
- ఫోన్ వాడుతున్నప్పుడు ప్రశాంతంగా ఉన్నట్లు అనిపించడం.
- ఫోన్ లేనప్పుడు చిరాకుగా కోపంగా ఉండడం
- ఒక్క రోజులో రెండు గంటల కంటే ఎక్కువగా ఫోన్ వాడటం
- ఒంటరితనం, డిప్రెషన్, ఒత్తిడి నుంచి బయటపడేందుకు అదో మార్గంగా ఎంచుకోవడం

**సెల్ ఫోన్ నుంచి బయటపడేందుకు ఏం చేయాలి :**

- ఫోన్ ను ఏ సందర్భంలో ఎక్కువ సేపు వాడుతున్నాం అనే విషయాన్ని చెక్ చేసుకోవడం
- సామాజిక మాధ్యమాల యాప్స్ ఫోన్ నుంచి డి ఇన్స్టాల్ చేయడం
- రోజులో కొంత సమయానైనా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచడం
- మనుషులతో ముఖాముఖి మాట్లాడడానికి, చాటింగ్‌లో మాట్లాడడానికి గల వ్యత్యాసాన్ని గుర్తించడం
- పండుకునేటప్పుడు, భోజనం చేసేటప్పుడు, వాష్ రూమ్ వాడకుండా ఉండడం, ఇలా చేయడం వల్ల సెల్ ఫోను నుంచి బయటపడవచ్చు

# అర్హులందరికీ రేషన్ కార్డు

- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లాప్రతినిది,మేజర్‌న్యూస్ (జనవరి 19): అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలి స్తామన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని ఆయన



సూచించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్ లైన్‌లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

# ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం...



మేయర్, డిప్యూటి మేయర్‌లను సన్మానిస్తున్న దృశ్యం.



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం.

- బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

మేడిపల్లి మేజర్‌న్యూస్(జనవరి 19):కాలనీ సంఘాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం వౌతుందని బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు.ఈ మేరకు ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 15 వ డివిజన్ శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీలో నిర్మించిన సంక్షేమ సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం 19 లక్షల నిధులతో బొల్లిగూడ లింక్ రోడ్డు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... కాంగ్రెస్ సర్కార్ సి ఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బోడుప్పల్ కార్పొరేషన్ అన్ని విధలా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ వల్లేపు శ్రీనివాస రావు, మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ అక్బర్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,ఆలయ కమిటీ మెంబర్స్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా వాణి రద్దు... : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై ఫీల్డ్ వెరిఫికేషన్ ఉన్నందున సోమవారం జరిగే ప్రజావాణి రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి నేడు (సోమవారం) నాడు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మామిడిపల్లి బస్సును పునరుద్ధరించండి

- డిపోమేనేజర్‌కు ఎమ్మెల్యే సిఫార్సు



డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 19): గతంలో షాద్‌నగర్ నుండి మామిడి పల్లి వరకు ఉన్న ఆర్టిసి బస్సును పునరుద్ధరించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్టిసి డిపో మేనేజర్‌కు సిఫార్సు చేశారు. ఈ మేరకు ఆదివారం నందిగామ మండలానికి చెందిన మాజీ ఎంపిటిసి కొమ్ముకృష్ణ, మార్కెట్ కమిటీ డైరక్టర్ మల్లేష్, అప్పారెడ్డిగూడ మాజీ ఉప సర్పంచ్ సీతారాం తదితరులు డిపో మేనేజర్‌ను కలసి సిఫార్సు లేఖను అందజేశారు. ఉద యం సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గతంలో మాదిరిగా యధావిదిగా బస్సులను కొనసాగించాలని లేఖలో పేర్కొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి,19): అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పేద ప్రజలకు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హులైన చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాల న సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించి నా వాటిని పరిశీలించి అర్హులకు కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు.పెండింగ్ దరఖాస్తులతో పాటు, కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబ విభజన కారణంగా కొత్త కార్డుల కోసం చేసిన దరఖాస్తులను సైతం పరిశీలిస్తామని చెప్పారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు గ్రామ సభల్లో లేదా వార్డు సభల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు.

## చేయి చేయి కలిపి....

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కీసర,మేజర్ న్యూస్:ఆకాలంగా చిన్న వయస్సులో మరణించిన స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు చేయి చేయి కలిపి ఆర్థిక సహాయం చేశారు. గత 18రోజుల క్రితం అనారోగ్యంతో ఆకాలంగా కీసర గ్రామానికి చెందిన మొరుగు నవీన్ (32) మరణించిన విషయం తెలిసిందే. మొరుగు నవీన్ కి భార్య ప్రవీణ, 7నెలల బాబు ఉండటంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితులు గమనించిన తోటి పాఠశాల, కళాశాల మిత్రులు ఒక్కరుగా నగదు జమచేశారు. ఆదివారం నవీన్ భార్య, తండ్రిని ఓదార్చి 63వేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చూపించారు. తోటి మిత్రులు నవీన్ కుటుంబానికి మానవత్వంతో చేసిన సహయంకు సమాజం శభాష్ మిత్రులంటే వీరేళ్లే... స్నేహమంటే ఇదేరా అంటున్నారు.

# కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19) : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శని వారం నాడు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్... సైబరాబాద్ ట్రాఫిక్ కమీషనర్, రాచకొండ ట్రాఫిక్ కమీషనర్, రోడ్స్ అండ్ బిల్డింగ్ అధికారుల తో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు %-%2025, రోడ్డు సేఫ్టీ సంబంధించిన వివిధ విషయాలపై సమీక్షించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి రాచకొండ, సైబరాబాద్ ట్రాఫిక్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు%-%2025 ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయి. ఈ నవనాగరిక, ఆధునిక, వేగవంతమైన సమాజము, కంప్యూటర్ యుగములో ప్రతి వ్యక్తికి మోటార్ వాహనము అవసరం తప్పనిసరి అయినదని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితిని గమనించినట్లయితే ప్రతి ఒక్క కుటుంబం కనీసం రెండు వాహనములకు తక్కువగా కలిగి ఉండుట లేదన్నారు. ఈ రద్దీకి తగినంతగా మనము రహదారులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేటి వేగవంతమైన పోటీతత్వ సమాజంలో, మానవ తప్పిదం వలన, సరిపడినన్ని రహదారులు ఉన్నప్పటికి, మోటారు వాహనములను సరియైన కండిషన్లో ఉండకపోవడం వలన, అతివేగముగా వాహనములను నడుపుట వలన వాహన డ్రైవర్ల నిర్లక్ష్య వైఖరి వలన రహదారిపై ఇతర వాహనదారుల బాధ్యతా రహిత ప్రవర్తన, రహదారి నియమాలను, ట్రాఫిక్ సిగ్నల్స్ ను సరిగా పాటించకపోవుట, అవగాహన లోపము, రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. జిల్లాలో ప్రతి రోజు ఇలాంటి మరణ వార్తలు దిన పత్రికలలో చూస్తున్నామన్నారు. రహదారి ప్రమాదాల వలన అనేక మంది ప్రజలు మరణిస్తున్నారని, క్షతగాత్రులవుతున్నారని ఎంతో ఆస్తినష్టం జరుగుచున్నదని అన్నారు. మరణాలు జరిగేవి చూసుకుంటే ఎక్కువ శాతం మరణాలు రహదారి




ప్రమాదాలే కారణము అవుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జిల్లాలో అనేక విధాలుగా ప్రమా దాలు సంభవిస్తున్నాయని, ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ఎందరో చనిపోవడం జరుగుతుందని అన్నారు. ఈ రహదారి ప్రమాదాల బారినపడిన వారిపై ఆధారపడిన కుటుంబాలు ఏ ఆధారము లేక రోడ్డుపై అనాధ లైపోవుచున్నారు. క్యాన్సర్, ఎయిడ్స్, ఇతర ప్రాణాంతక వ్యాధుల కంటే ఎక్కువగా రహదారి ప్రమాదాలలోనే ప్రాణనష్టం జరుగుచున్నదన్నారు. ప్రపంచంలో నానాటికి సంఖ్య పెరుగుట వలన మరియు శీఘ్రగతిని పారిశ్రామికీకరణ జరుగుతుండడం వలన, వాహనముల సంఖ్య విపరీతముగా పెరుగుట వలన రహదారులపై రద్దీ అధికముగా ఏర్పడుట వలన పూర్తిగా ప్రమాదాలు సంభవించకుండ చూడటం అసాధ్యం అని అన్నారు. అధికారులుగా మనం కలిసి విధులు నిర్వహిస్తు, అవగాహన కార్యక్రమాలు చేపడితే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చు అని అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసో త్స వాల బాగంగా జనవరి 1, 2025 నుండి జనవరి 31, 2025 వరకు నిర్వ హిస్తున్న కార్యక్రమాల్లలో విద్యార్థులతో ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమా దాలను నివారిద్దాం అనే నినాదంతో "అమూల్యమైన ప్రజల ప్రాణాలను కాపాడి, ప్రమాద రహిత జిల్లా కొరకు అందరం కలిసి శ్రమిద్దాం" అని తెలిపారు. ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలానికి కమీటీలు చేరుకోని ప్రమాదానికి కారణమైన వివరాలను సేకరించి ప్రత్యమ్నాయ చర్యల కోసం పై అధికారులు తెలిపే విధంగా చూడాలన్నారు. సామాజిక బాధ్యతగా వాహనం నడిపేవారందరూ రహదారి భద్రతా నియమాలను సక్రమంగా పాటించాలన్నారు. వాహానాల యజమానులు, డ్రైవర్లు, విద్యార్థులు,ఉద్యోగస్తులు ప్రజానీకము రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, డిఆర్ఓ సంగీత, సంబంధిత అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2025 పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జడ్పి సిఇఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ట్రాపిక్ అధికారులు, ఆర్టీసి ఆర్ ఎమ్, రోడ్స్ అండ్ బిల్డింగ్ అధికారులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాత జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే

- 1991-92 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- 33 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 19) : ఆరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92బ్యాచ్ పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కాగజ్‌ఘట్‌లోని సిరి నేచర్ వ్యాలీ రిసార్ట్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నాటి మధుర స్మృతులు, నాటి జ్ఞాపకాలు, విద్యార్థి దశలో చేసిన అల్లర్లు, ఆనాటి మరుపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకొని ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. 33 ఏళ్ల తర్వాత ఒకే చోట కలవడంతో వారి ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి. బెంచ్ మెంట్స్, ప్రియ మిత్రులను ఆత్మీయ ఆలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా గురువులను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. మనమంతా ఎక్కడ ఉన్నా స్నేహితులను మర్చిపోవద్దని, వాట్సాప్ గ్రూప్ ద్వారా స్నేహితుల బాగోగులు తెలుసుకోవాలని, ఎవరైనా అనారోగ్య కారణం, ఆర్థికంగా సతమతమవుతున్న వారికి ఆర్థికంగా ఉన్న వారు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. వివిధ రంగాలలో తమ స్నేహితులు మంచి హోదాల్లో ఉన్నారని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. రాజకీయాలలో, రియల్ ఎస్టేట్, స్వయం ఉపాధి రంగాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. గ్రూప్ ఫోటోలు దిగి కొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులతో పాటు, పూర్వ విద్యార్థులు చీరాల రమేష్, జగన్మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, ప్రకాశ్ గౌడ్, ఎ శ్రీనివాస్, పి. రవి, కె పద్మ, పి. కవిత, సవిత, అలివేలు, సరిత, రజిత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై 21 నుండి గ్రామ సభలు

## మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మండల అభివృద్ధి అధికారి బి.సరిత



కందుకూరు, మేజ్‌న్యూస్ ( జనవరి 19): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత కార్డులకు సంబంధించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఈ నెల 21 నుండి 23 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి బి.సరిత ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 16 వ తేది నుండి ప్రారంభమైన సర్వే నేటితో ముగియనుండడంతో రేపటి నుండి మండలంలోని 35 గ్రామ పంచాయతీలను 7 క్లస్టర్లుగా విభజించడంతో పాటు ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ సభలు పెట్టి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

★1 వ క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీడీవో బి. సరిత పర్యవేక్షణలో కందుకూరు 21 వ తేది,కొత్తగూడ 21న, దెబ్బడగూడ 22 న,జైత్వారం 22 న, పెద్దమ్మ తండ 23 న, దావూద్ గూడ తండ 23న గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ అధికారుల అధ్యక్షతన గ్రామ సభలు ఉంటాయి.

★2 వ క్లస్టర్ ఇంచార్జ్ తాహసీల్దార్ కె.గోపాల్ పర్యవేక్షణలో రాచులూరు 21న, బేగంపేట్ 21న, బైరాగిగూడ 22న, లేమూర్ 22న,సరస్వతిగూడ 23 న, అగర్‌మియాగూడ 23న గ్రామ సభలు.

★3వ క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీవో గీత పర్యవేక్షణలో గూడూరు 21న, అన్నోజిగూడ 21 న,కటికపల్లి 22న, కొత్తూరు 22న, దాసర్లపల్లి 23 న, దాసర్లపల్లి తండ 23న గ్రామ సభలు.

★4 వ క్లస్టర్ ఇంచార్జ్ పంచాయతీ రాజ్ ఏఈ సతీష్ పర్యవేక్షణలో బేగరికంచ 21 న, మీర్‌ఖాన్‌పేట్ 21న, సార్లరావులపల్లి 22 న,ఆకులమైలారం 22న, తిమ్మాపూర్ 23న, మాదాపూర్ 23న గ్రామ సభలు.

★5 వ క్లస్టర్ ఇంచార్జ్ శారద (ఆర్‌డబ్యూస్ ఏఈ) పర్యవేక్షణలో గుమ్మడవెల్లి 21 న,కొలనుగూడ 21న, ముచ్చర్ల 22న, సాయిరెడ్డిగూడ 22న గ్రామ సభలు.

★6 క్లస్టర్ ఇంచార్జ్ ఏ.రవిందర్‌రెడ్డి ( ఏపీఓ) పర్యవేక్షణలో పులిమామిడి 21, ధన్నారం 21, చిప్పలపల్లి 22, మురళినగర్ 22న, గ్రామ సభలు.

★7 క్లస్టర్ ఇంచార్జ్. వై,లావణ్య (వ్యవసాయ అధికారి) పర్యవేక్షణలో నేదునూరు 21న, బాచుపల్లి 21న జబాబ్బర్ గూడ 22 వ తేదిన గ్రామ సభలు ఉంటాయి.

# గ్రీన్ పీల్డ్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతుల సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): గ్రీన్ పీల్డ్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులు సమావేశం ఆదివారం మండలంలోని అగర్‌మియాగూడలో నిర్వహించారు. ఈసమావేశానికి సీపీఎం పార్టీ జిల్లా నాయకులు రామచందర్, మండల కార్యదర్శి బాల్‌రాజ్ లు సంఘిభావం ప్రకటించారు. వివిధ గ్రామాల నుండి 80 మంది రైతులు పాల్గొని పోర్ట్ సీటీ రోడ్డుకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని, ప్రభుత్వం భూమికి భూమి ఇస్తేనే సహకరిస్తామని, లేనిచో పోరాటానికి సిద్ధం మని రైతులు తెలిపారు. సమావేశంలో సుధాకర్‌రెడ్డి, డిల్లి గణేష్, పాండురంగారెడ్డి, కె.గనేష్, కె.ఐలయ్య, ప్రశాంత్‌రెడ్డి, రాజు, అనురాధ, కృష్ణవేణి, స్వామి, రమేష్, తిరుపతయ్య, రాములు, వీరయయ, జంగయ్య, నారాయణ, రాములు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 19) : వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని ప్రాంతీయ రవాణా కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలంపాట కార్యక్రమం నిర్వహించడం జరిగిం దని ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్‌చంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 178 వాహనాలను వేలం వేసినట్టు తెలిపారు. వాహనాల అమ్మకానికి గాను 55 లక్షల 6500 రూపాయలను వసూలు చేయడం జరిగిందన్నారు.



# బంగారు భవిష్యత్‌కు మరో అవకాశం ఓపెన్ స్కూల్ : రాష్ట్ర కోఆర్డినేటర్ మాధవి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 19): కొన్ని అనివార్య కారణాల మూలంగా చదువును మధ్యలోనే ఆపి వేసిన వారు తిరిగి చదువుకొని బంగారు భవిష్యత్ నిర్మించుకునేందుకు ఓపెన్ స్కూల్ ఎంతో దోహదం చేస్తుందని రాష్ట్ర కోఆర్డినేటర్ మాధవి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎయిడెడ్ జియోన్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరిగే తరగతులను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. భవిష్యత్‌తో పై చదువులు చదవడానికి, ఉన్నత ఉద్యోగాలు సంపాదించడానికి ఓపెన్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల్లో చదువుకు దూరమైన వారు సద్వినియోగం చే సుకోవాలన్నారు. ఈ స్కూల్ లలో చదివే వారికి ఉచితంగా ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కెవి సత్యనారాయణ, పాఠశాల కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి,



ఉపాధ్యాయులు భాస్కర్, విక్రమ్, శిరీష, రవిందర్, చెన్నయ్య, మహేందర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కోటబాస్‌పల్లిలో ఘనంగా మైసమ్మ జాతర ఉత్సవాలు...

- మైసమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠాపన నిర్వహించిన గ్రామస్థులు
- మైసమ్మ విగ్రహాన్ని ఇప్పించిన సిరిగిరిపేట్ సాయి రెడ్డి..
- మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు





గ్రామంలో భోనాల ఉత్సవాలు.



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 19):తాండూరు మండల పరిధిలోని కోటబాస్ పల్లి గ్రామంలో ఆదివారం సిరిగిరి పెట్ సాయి రెడ్డి (మైసమ్మ విగ్రహ దాత), గ్రామ పెద్దలు సిరిగిరిపేట వీరేందర్ రెడ్డి, సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి (బాబన్న,) మండల వైస్ చైర్మన్ స్వరూప వెంకట్రాంరెడ్డి,మాజీ సర్పంచ్ నాగార్జున ఆధ్వర్యంలో గ్రామ దేవత మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనతో పాటు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనాలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. పాడిపంటలు సిరులు పెట్టాలని రైతుల కుటుంబాలలో సంతోషం నింపాలని గ్రామంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలను సంతోషంగా జీవించాలని గ్రామ పెద్దలు మొక్కులు కోరారు. ఈ కార్యక్రమంలో గుటిక రాజశేఖర్ రెడ్డి, పి. నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, పి. రమేష్ అయినెల్లి చిన్న మాధవరెడ్డి, వివి రెడ్డి, నాగప్ప టీచర్, గ్రామ పెద్దలు యువకులు, పాల్గొన్నారు.

# క్రీడాలతో అందరి మధ్య మంచి స్నేహ సంబంధం పెరుగుతుంది

- ఓటమితోనే విజయం సాధ్యం అవుతుంది
- పోలీస్ వర్సెస్ ప్రెస్ క్రికెట్ మ్యాచ్ అద్భుతంగా సాగింది
- తాండూరు డిఎస్పి బాల కృష్ణ రెడ్డి వెల్లడి



బహుమతుల కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్పి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 19): క్రీడాలతో అందరి మధ్య మంచి సంబంధం పెరుగుతుంది అని, ఈ స్నేహ బంధం మరింత బలంగా మారుతుంది అని తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. క్రీడాలు ఎంతో ఉతేజ పరుస్తాయని అన్నారు. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రెస్, వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ ను ఆదివారం నాడు తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం లోని ఇందూర్ గ్రామ సమీపంలో ధూమ్ ధామ్ గా నిర్వహించారు. హోరా హోరీగా సాగిన ఈ క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించింది తోలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ జట్టు నిర్ణిత 16ఓవర్ల లో 182పరుగులు చేసింది అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రెస్ జట్టు 16ఓవర్ల లో 134 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైనది. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న తర్వాత డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఓటమి తో దిగులు చెందకుండా మరింత ముందుకు సాగాలి అని, ఓటమి చెందిన వారు తప్పకుండ విజయం సాధిస్తారు. అని ఆయన అన్నారు. పోలీస్ ప్రెస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఎంతో అద్భుతంగా సాగింది అని అన్నారు. ఇలాంటి మంచి వాతావరణాన్ని ముమ్ముందు కొనసాగిద్దాం అని చెప్పారు మారు మూల గ్రామిణ ప్రాంతంలో కూడా ఇందూర్ క్రికెట్ అసోసియేషన్ వారు ఎంతో మంచిగా సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అని ఇందుకు గాను ఎంతో శ్రమించిన వెంకట్, బాలు, వారి బృందాన్ని డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి మెచ్చుకున్నారు. తాండూరు రూరల్ సీఐ నాగేష్ మాట్లాడుతూ ఇక్కడ మంచి వాతావరణంలా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం మంచి పరిణామం అని అన్నారు. క్రీడాల తో స్నేహబంధం పెరుగుతుంది అని పేర్కొన్నారు ఇక్కడ క్రీడా మైదానం ఎంతో బాగుంది అని మంచి ఏర్పాట్లు చేసిన పెద్దేముల్ ఎస్ ఐ శ్రీధర్ రెడ్డిని ఇందూర్‌కు చెందిన క్రీడాకారులు వెంకట్, బాలు, తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలొ కరణ్ కోట్, యాలల, బషీరాబాద్, పెద్దేముల్, పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు విట్టల్ రెడ్డి, గిరి, శంకర్, శ్రీధర్ రెడ్డితో పాటు సీనియర్ జర్నలిస్ట్ లు వేణు గోపాల్ రెడ్డి, పి. రాంచందర్, లింగేష్, భీమ్ షన్ రావు, రామకృష్ణ, జగన్, నిరంజన్, గోపాల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకి చేరేలా వార్డు సభలు నిర్వహణ


- పీర్జాదిగూడ నగర కమిషనర్ టీఎస్వీఎన్. త్రిలేశ్వర్ రావు



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 19):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సంక్షేమ పథకాలు ప్రజలకి చేరే విధంగా అవగహన సభలు ఏర్పాటు చేయనున్నట్లు పీర్జాదిగూడ నగర కమిషనర్ టీఎస్వీఎస్ త్రిలేశ్వర్ రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోస, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు సందర్భంగా వార్డు సభలలో అవగహన కల్పించనున్నట్లు కమిషనర్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులలో ఈ నెల 21 మంగళవారం నుంచి 23వ తేది గురువారం వరకు వార్డు సభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభలలో ప్రజలు పాల్గొని లబ్ధిదారుల వివరాలు, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

# గెట్ టూ గెదర్ నిర్వహించిన గుడుపల్లె అంజమ్మ-రామయ్య ఫ్యామిలీ

- ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా వన భోజనాలు
- పురుషంపల్లిలో సందడిగా గడిపిన గుడుపల్లె ఫ్యామిలీ మెంబర్స్



ఆత్మీయ సమేళ్ళనంలో పాల్గొన్న గుడుపల్లె ఫ్యామిలీ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 19):పరిగి పట్టణానికి చెందిన గుడుపల్లె అంజమ్మ-రామయ్య కుటుంబ సభ్యులు అందరూ ఆదివారం వారు పుట్టి పెరిగిన వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం పురుషంపల్లి గ్రామంలో గెట్ టూ గెదర్ కార్యక్రమం నిర్వహించారు. గెట్ టూ గెదర్ సందర్భంగా వన భోజనాలు నిర్వహించారు. గుడుపల్లె ఫ్యామిలీ మెంబర్స్ అందరూ ఒకే దగ్గర కలిసి సందడి గడిపారు. కుతూళ్లు, అల్లుళ్లు, కుమారులు, కోడళ్లు,మనుమళ్లు,మనమరాళ్లు అందరూ సంతోషంగా సరాదగా గడిపారు. అక్కడే అందరూ కలిసి భోజనాలు చేశారు. అనంతరం మహబుబ్‌నగర్‌లోని పిల్లల మర్రికి వెళ్లి ఎంజాయ్ చేశారు. వారందరూ పాత జ్ఞాపకాలు, గడిపిన క్షణాలను నెమరువేసుకున్నారు. కుటుంబ పెద్దలు,కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# గ్రామసభలు రేపటి నుండి ప్రారంభం

- ఎంపిడివో మమత భాయి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 19): రాష్ట్ర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం శామీర్ పేట మండల పరిధిలో గ్రామసభలు రేపటి నుండి జనవరి 24 వరకు నిర్వహించనున్నారు. మండల అభివృద్ధి అధికారి మమతాబాయి తెలిపిన ప్రకారం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలపై ఈ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేపడతారు. గ్రామసభల షెడ్యూల్:జనవరి 21:అలియాబాద్ - ఉదయం 8 గంటలకుబొమ్మరాసి పేట - ఉదయం 10 గంటలకుబాబా గూడ - మధ్యాహ్నం 2 గంటలకుజనవరి 22:పొన్నాల,లాల్ గాడి మలక్ పేట - ఉదయం 10 గంటలకుజనవరి 23:యాడారం - ఉదయం 9 గంటలకుతుర్కపల్లి - ఉదయం 10 గంటలకుమురహరి పల్లి - మధ్యాహ్నం 2 గంటలకుజనవరి 24:శామీర్ పేట, మజీద్ పూర్ - ఉదయం 10 గంటలకు;ఈ సభలలో గ్రామస్తులు పాల్గొని ఈ సమావేశాలను విజయవంతం చేయాలని మమతాబాయి విజ్ఞప్తి చేశారు.

# లోకమంతన్ 2024 సక్సెస్ మీట్ అవార్డుని అందుకున్న న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 19): మండలంలోని గోకపస్లబాద్ గ్రామంలో న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, గురుకులాల్లో ఎక్కువ సీట్లు సాధించినందుకు మరియు భారత సంస్కృతిక కల్చరల్ ప్రోగ్రామ్ చేసేటందుకు తక్కువ కాలంలోనే విద్యార్థులకు మంచి బోధన అందించడం వల్ల లోకమంతం 2024 సక్సెస్ మీట్ అవార్డుని లోకమంతన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ చేతుల మీదుగా హైదరాబాదులోని స్టాండ్లీ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగినటువంటి వేడుకల్లో న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ రాజ అరుణ్ కు అందించారు. ఈ కార్యక్రమంలో న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సతీష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను బెదిరించిన పసుల రామ్మూర్తిపై

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## నవాబుపేట్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం.

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 19):
నవాబుపేట్ మండల కేంద్రంలో ఈనెల 18వ తేదీన ఆంధ్రజ్యోతి దినపత్రికలో మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మందకృష్ణ మాదిగను బెదిరిస్తూ చంపుతామని బహిరంగంగా చెప్పడం జరిగిందని, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవాబు పేట్ ఎస్ ఐ అరుణ్ కుమార్ కు ఆదివారం పసుల రామ్మూర్తిపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఎంఎస్పి వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇంచార్జ్ చిటిగిద్ద కిష్టయ్య తెలిపారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నవాబు పేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ,ఎంఎస్పి సీనియర్ నాయకుడు నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకట్ మాదిగ, రవీందర్ మాదిగ,నరసింహులు మాదిగ, రవి మాదిగ, శంకర్ మాదిగ, శుభాన్ మాదిగ, యాదయ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి మరో 3 పథకాలు ప్రారంభం...

● పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.

పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 19)ఃఈ నెల 26 నుండి తెలంగాణ రాష్ట్రంలో మరో 3 పథకాలను ప్రజా ప్రభుత్వం ప్రారంభిస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం అయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఈ నెల 26 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించబోతున్న రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాకు 5 లక్షల 84 వేల వ్యవసాయ యోగ్యమైన భూమి కి గాను మొదటి విడత 6000 రూపాయల చొప్పున 350 కోట్ల రూపాయల రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. పరిగి నియోజకవర్గం లో 1 లక్ష 49 వేల ఎకరాలకు గాను మొదటి విడత సహాయం క్రింద 6000 రూపాయల రైతు భరోసా క్రింద 90 కోట్ల రూపాయలు పరిగి నియోజకవర్గం వికారాబాద్ జిల్లా వరకు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డులను మంజూరు చేశామని ఇంకా లబ్ధి దారులకు గ్రామ సభల ద్వారా అభ్యర్థులను స్వీకరించి వారికి మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా లబ్ధి దారులను ఎంపిక చేసి మంజూరు చేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశామన్నారు. పరిగి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 'లక్ష డప్పులు, వేయి గొంతుకల'ను జయప్రదం చేయాలి

● రేపు కొడంగల్‌లో ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ● ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎస్.సోమశేఖర్

కొడంగల్, జనవరి 19 (మేజర్‌న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు, వేయి గొంతుకలు మహాప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎస్.సోమశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం కొడంగల్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోరుతూ మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన మహాప్రదర్శన కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతీ ఇంటి నుంచి డప్పుతో పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగంగా ఈ నెల 21న కొడంగల్‌లో ఉదయం 10 గంటలకు ఎమ్మార్పీఎస్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులు,



కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మాదిగ సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, డీవీఎంసీ సభ్యుడు కె.దస్తప్ప, అంబేద్కర్‌వాదులు దాము, గజ్జల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్.మల్కప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.ఆంజి, జిల్లా కార్యదర్శి యం.శ్రీనివాస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు మధు, అంబేద్కర్ సంఘం నాయకులు చిన్నయ్య, లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్




రైతు భరోసా సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, జనవరి 19 (మేజర్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. ఆదివారం కొడంగల్ రెవెన్యూ శివారులో వ్యవసాయ పంటలు సాగు చేయని భూములను కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఏఈవో రాజురాథోడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు యోగ్యమైన వ్యవసాయ భూముల గుర్తింపులో అప్రమత్తత అవసరం అన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలతో లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని, సర్వేలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు. అదే విధంగా కొడంగల్ మున్సిపల్‌లో అధికారులు నిర్వహిస్తున్న కొత్త రేషన్ కార్డుల సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన లబ్ధిదారులు ఎంపికయ్యేలా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కొత్త రేషన్ కార్డుల సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

# ఘనంగా ఘట్టుమైసమ్మ జాతర



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 19): ఘట్‌కేసర్ పట్టణంలోని ఘట్టుమైసమ్మ అమ్మవారి జాతర అదివారం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. బోనాలు, ఒడి బియ్యం అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్‌యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారిణి భాగ్యలక్ష్మి-ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల ఏర్పాట్లు చేయగా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...

● బోడుప్పల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు ఏర్పుల మహేష్




మేడిపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 19)ఃబోడుప్పల్ నగర పాలక సంస్థ ఈస్ట్ జోన్ పరిధిలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని బోడుప్పల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు ఏర్పుల మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి జె పి అధిష్టానం నాపై నమ్మకంతో పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పడం పై హర్షం వ్యక్తం చేస్తూ,కేంద్రంలో బి జె పి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రణాలికలు రూపొందిస్తూ ప్రతీ కార్యకర్తను, నాయకులను కలుపుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. నాకు సహకరించిన పార్టీ అధినాయకత్వానికి ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కబడ్డి పోటీలో కంకల్‌కు ద్వితీయ బహుమతి



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 19)ః

క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని ఆర్ఎస్ఎస్ నాయకులు అనంతరెడ్డి, రమేష్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో పరిగి కండ నుంచి పూడూర్ మండలం కంకల్ గ్రామానికి చెందిన వారికి ద్వితీయ బహుమతి రావడం జరిగింది. బీజేపీ జిల్లా అదికార ప్రతినిధి రవీందర్ ప్రోత్సహం బహుమతీ గెలిచినట్లు తెలిపారు.

# యూనిటీ క్రికెట్ టోర్నమెంట్‌లో బాజీగర్ టీం ఫైనల్‌లో విజయం




బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి19)ః బషీరాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో తాండూర్ సిటిజన్ జట్టు, బషీరాబాద్ బాజీగర్ టీంలు తెలపడగా బషీరాబాద్ బాజిగర్ టీం విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టోర్నమెంట్ స్పాన్సర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, బషీరాబాద్ ఎస్సై శంకర్ హాజరై బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బన్సీలాల్ నాయక్, రవి ప్రసాద్, మాజీ మండల యూత్ అధ్యక్షులు రియాజ్ బాండ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేష్ రాథోడ్, నరేష్, యువ నాయకులు శ్రీకాంత్, రాము, ముక్తార్, జగదీష్, ఇషాక్, శైబాజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# దోమ ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 19)ః దోమ మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులు దిర్సంపల్లి జిల్లా నూతన ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, వీళ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ త్యాగ ఫలితమే "భారత రాజ్యాంగం"...

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పూజించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం.

మేడిపల్లి,మేజర్‌న్యూస్ (జనవరి 19):అంబేద్కర్ త్యాగ ఫలితమే భారత రాజ్యాంగం రూపుదిద్దుకున్నదని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కూడలి వద్ద నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 309వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించాడని కొనియాడారు. అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశంలో అమలు చేయబడ్డ రోజు జనవరి 26 కాబట్టి రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని విధిగా ఉంచాలని నత్తి మైసయ్య అన్నారు. చాలామంది గణతంత్ర దినోత్సవ నిర్వాహకులు అంబేద్కర్ చిత్రపటాన్ని విస్మరిస్తున్నారని అలాంటి వారిపై పోలీసు అధికారులు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య, ఏసురాజు,నవరకు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారపదార్థాలు అమ్మితే కఠినమైన చర్యలు

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి
- బేకరీలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు



వికారాబాద్‌లో పట్టుబడిన కల్తీ ఆహారపదార్థలు, కెమికల్స్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19): ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కల్తీ ఆహార పదార్థాలు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం జిల్లా టాస్క్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు సిబ్బంది వికారాబాద్ పట్టణంలోని కేక్ - బేకర్స్ మరియు ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలలోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీలలో దాడులు నిర్వహించి గడువు ముగిసిన, అశుభ్రంగా ఉన్న మరియు సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపినా బేకరీ ఐటమ్స్ పట్టుకొని సిజ్ చేశారు. కేక్ - బేక్స్ యజమాని మనష్ మరియు ధారూర్ లోని బెంగళూరు



ధారూర్‌లో పట్టుబడిన కల్తీ ఆహారపదార్థలు,కెమికల్స్.

అయ్యాంగార్ బేకరీ యజమాని సచిన్ లను అదుపులోకి తీసుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసులు నమోదు చేయించారు. టాస్క్ ఫోర్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఇట్టి దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే కల్తీ, కెమికల్ కల్పిన ఆహార పదార్థాలు అమ్మిన, వాటిని ప్రోత్సహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు బయటి పదార్థాలు కొనే ముందు, తినే ముందు అవి కల్తీవా, ఏదైనా కెమికల్ కలిసిందా అని గ్రహించాలని ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఆంజనేయులును సంప్రదించాలని ఆయన కోరారు.

# కార్మిక రాజ్య సాధనకు సిద్ధం కావాలి

- కమ్యూనిస్టు శ్రేణులకు వి.ఎస్. బోస్ పిలుపు
- జవహర్ నగర్‌లో సిపిఐ వంద సంవత్సరాల బహిరంగ సభ
- పెద్ద ఎత్తున పాల్గొన్న సిపిఐ శ్రేణులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 19): కార్మిక రాజ్య సాధన కోసం కమ్యూనిస్టు శ్రేణులు కంకణ బద్ధులవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ పిలుపునిచ్చారు. ఆదివారం మెద్చల్ జిల్లా జవహర్ నగర్‌లో సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన వి.ఎస్. బోస్ మాట్లాడుతూ, సిపిఐ వందేళ్లుగా ప్రజల సమస్యల పరిష్కారానికి కొనసాగుతున్న పోరాటాలను గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం మొదటిగా డిమాండ్ చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీయేనని, కాన్పూర్ మరియు మీరట్ కుట్ర కేసులని ఎదుర్కొన్న చరిత్ర సిపిఐకి ఉందని పేర్కొన్నారు. దున్నే వాడికే భూమి అనే నినాదంతో భూసంస్కరణల కోసం నిస్వార్థంగా




పోరాడిన ఘనత సిపిఐకి దక్కిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సిపిఐ పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా సిపిఐ చారిత్రకంగా తీర్మానాలు చేసి, ఉద్యమంలో భాగస్వామిగా నిలిచిందని చెప్పారు. బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు శ్రేణులు మరింత ఉత్సాహంగా ఉద్యమించాలని, దేశంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీనే శ్రేయస్కరమని బోస్ పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన మద్దతు దక్కి, భవిష్యత్తులో అధికారంలోకి రావడం అనివార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సహాయ కార్యదర్శులు ఉమా మహేష్, దామోదర్ రెడ్డి, శంకర్, ధరసరథ్, సహదేవ్, జంగయ్య, శంకర్ రావు, యాదగిరి, స్వరూప, రాజేశ్వరి, ప్రవీణ్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మాలలపై వ్యతిరేక వైఖరిని మానుకోవాలి

- మాలల జోలికొస్తే ఖబర్దార్
- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య


మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపై వ్యతిరేక వైఖరిని మానుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మాలమహానాడు జిల్లా కమిటీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య హాజరై మాట్లాడుతూ.... మేధావుల ముసుగులో మాలలపై విషం కక్కుతున్న వారి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. మాలలపై అదేపనిగా పరుషపదజాలంతో మాట్లాడడం సరికాదన్నారు. అంటరానితనం, ఆకలి, పేదరికం, అవమానాలతో అల్లాడుతున్న మాలలపై ఉద్దేశపూర్వకంగా విమర్శించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాలల జాతి ఐక్యత కోసం అస్తిత్వ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపై వ్యతిరేక వైఖరిని మానుకోవాలన్నారు. అనంతరం మాలమాహనాడు రాష్ట్ర అధ్యక్షులు భూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా నాయకురాలు రవళి, రమ అధ్యక్షతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. మాలమాహనాడు రాష్ట్ర కార్యదర్శి మాల వికాష్, మాల యువత ప్రధాన కార్యదర్శిగా బేగరి మహేష్, జిల్లా అధ్యక్షులుగా బి.మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులుగా యాదగిరి, సురేష్, సహాయ కార్యదర్శి మాణిక్యం, ప్రచార కార్యదర్శి మురళిమోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి జగన్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, షాద్‌నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు సుంకం నర్సింహ్మా, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు శేఖర్, నాయకులు గణేష్, అరుణ్, తేజ, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డిలు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని నేదునూరులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ ఆదివారం ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసి విజేతగా నిలిచిన జట్టుకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు క్రికెట్ ద్వారా యువకుల్లో నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని అన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. పోటీలలో 8 జట్లు పాల్గొన్నాగా విజేతగా నిలిచిన నేదునూరు బుల్స్ జట్టుకు మాజీ ఉపసర్పంచ్ బుడ్డీరపు శ్రీనివాస్ రూ.10 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి చాంఫియన్ చేజర్స్‌కు కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డీనేటర్ ఎండి అఫ్జల్‌బేగ్ 6 వేల రూపాయలు, మెమొంటోలు గంగుల శమంత ప్రబాకర్‌రెడ్డిలు అందించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, మాజీ వార్డు సభ్యులు సోమరాజు వెంకటేష్, ఏ.కుమార్, అంబేద్కర్ యువజన సంఘం సలహాదారులు వి.శ్రీరాములు, వరికుప్పల బాబు, ఏ.దర్శన్, ఏ.కరుణాకర, ఎం.వెంకటేష్,బిజసుధాకర్, జి.జగన్, ఎస్.రాజు, మహేందర్, ఏ.మహేందర్, శ్రీశైలం యాదవ్, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎల్ఓసి చెక్కు అందజేత

● కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 19)ః
దోమ మండల పరిధిలో ని అయినాపూర్ గ్రామానికి చెందిన కోనేరు రామచంద్రయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని రామచంద్రయ్య గౌడ్ కుటుంబ సభ్యులు కలిసి ప్రభుత్వం నుండి సహాయం కావాలని కోరగా ప్రభుత్వం నుండి 2,50,000 రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పించడం జరిగింది.

ఈ చెక్కును తన కుటుంబ సభ్యులైనటువంటి కోనేరు జనార్దన్ గౌడ్‌కి ఆదివారం తన నివాసంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయినాపూర్ సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు. రామచంద్రయ్య గౌడ్ కుటుంబ సభ్యులు ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం కావాలని భాస్కర్ గౌడ్ ని కోరగా భాస్కర్ గౌడ్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రెండు లక్షల 50 వేల రూపాయలు వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. ఇక ముందు కూడా అయినా పూర్ గ్రామంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకున్న అయినాపూర్ గ్రామంలో ఇంకా ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్న మా దృష్టికి తీసుకురా వాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జనార్దన్ గౌడ్, నరేందర్ గౌడ్, బాలయ్య గౌడ్, వెంకట్ రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక అభిషేకం



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 19)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయం దగ్గర నీటి గుండాల మధ్యలో స్వయంభుగా బ్రహ్మసూత్రం కలిగిన శివాలయం తాండూరు నియోజకవర్గంలో ప్రముఖ శైవ క్షేత్రలైన శ్రీసీతారామచంద్రస్వామి,శ్రీరామలింగేశ్వర స్వామి సన్నిధిలో శివస్వాములు ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు,శివ స్వాములు ఓం నమః శివాయ అంటూ.. స్వామివారిని నామస్మరణను స్మరించుకోవడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు మారుమోగాయి. స్వామివారి సన్నిధానంలోని అభిషేకం ఆలయ అర్చకులు జంగం రాజు పూజరి ముందుగా అర్చకస్వాములకు ప్రత్యేక పూజలు స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని. శివదీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి,సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతా యని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీక్షల్లో అత్యు త్తమైనది శివ దీక్ష,లయకారుడైనా పరమశివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకమని అన్నారు.అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు భక్తి శ్రద్ధలతో కొలుస్తారు.దీక్షల్లో అత్యుత్తమైనది శివదీక్ష అని తెలిపారు, ఈకార్యక్రమంలో తాండూరు శ్రీ కోటేశ్వర దేవాలయ ఆశ్రమం గురుస్వామి, నర్సింలు స్వామి,శ్రీహరి స్వామి,రవి స్వామి శివ భక్తులు పాల్గొన్నారు.



# న్యూ బెంగళూరు బేకరీ నిర్వాహకుడిపై కేసు నమోదు

● ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్




ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 19)ః
విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మండల కేంద్రంలోని లతీఫ్ ఉన్నిసా మసీదుకు ఎదురుగా ఉన్న న్యూ బెంగళూరు బేకరీ నందు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఆ తనిఖీల్లో భాగంగా బేకరీ నిర్వాహకుడు బేకరీలో తయారు చేసే తిను పదార్థాలలో వాడే ఫుడ్ కలర్ ఐటమ్స్ కాలం చెల్లినవిగా గుర్తించారు.ఆ ఎక్స్పైర్ అయిన ఫుడ్ కలర్ పదార్థాలను సీజ్ చేసి అట్టి బేకరీ నిర్వాహకుడి పైన కేసు నమోదు చేసినట్టు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.



నిషేదిత ఫుడ్ కలర్స్

# రాజ్ సుఖ్ నగర్, అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

● అసోసియేషన్ అధ్యక్షులుగా జే.దాస్ ఘన విజయం

● కాలనీ వాసుల మద్దతుకు కృతజ్ఞతలు

: మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి




కీసర,మేజర్ న్యూస్ (జనవరి,19):నాగారం మున్సిపాలిటీ 16వ వార్డు రాజ్ సుఖ్ నగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు విజయం సాధించడంలో కాంగ్రెస్ ప్యానెల్ కీలక పాత్ర పోషించింది.జే. దాసు 110 ఓట్ల భారీ మెజారిటీ తో అధ్యక్షుడిగా ఎన్నికై, తమ ప్యానెల్‌ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన వారందరికీ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీవా సుల మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, సుమిత్ర సురేష్, మరియు ఇతర పార్టీ కార్యక ర్తల కృషిని కొనియాడారు. అలాగే గెలుపొందిన దాసు గారితో పాటు వారి ప్యానెల్ సభ్యులకు కాంగ్రెస్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తిస్థాయిలో విజయోత్సవం జరుపుకుం టూ, కాలనీలో ఉమ్మడి అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ హామీ ఇచ్చింది.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 19)ః దోమ మండల పరిధిలో ని శివారెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం శివ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన వడ్డే పద్మ భర్త ఎల్లయ్యకి పరిగి ఎమ్మెల్యే మన ప్రియతమ నాయకులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో వారికి సీఎం రిలీఫ్ ఫండ్ 1 లక్ష రెండువేల రూపాయల చెక్కును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చిన్నయ్య, మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ పి. సత్యనారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాహెబ్ ఖాన్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 19)ః
దోమ మండలపరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి తృతీయ బోనాల ఉత్సవాల్లో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నా రు. అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 21 నుండి 24 వరకు గ్రామసభలు



పూడుర్ మేజర్ న్యూస్ (జనవరి 19)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కొరకు గ్రామ సభ నిర్వహించినట్లు ఎంపీడీవో పాండు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈనెల 21 నుండి 24 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాలు అందరు పాల్గొనలని తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోని వారు కూడా గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.

# సంక్షేమ పథకాలు అందరికీ చేరాలి

● బిజెపి జిల్లా నాయకులు సుదర్శన్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 19)ః అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు విలాసాగరం సుదర్శన్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రేషన్ కార్డుల మంజూరు ఆలస్యమైందని విమర్శించారు. సుదర్శన్ మాట్లాడుతూ... అర్హులైన వారిని గుర్తించి, వారికి రేషన్ కార్డులు అందించడమే కాకుండా, దరఖాస్తు చేసుకోని పేదవారికి కూడా ఈ అవకాశాన్ని కల్పించాలి. అలాగే, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, వారికి జీవితంలో నిలువని భరోసా కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన వాదనలు ఈ అంశాల్లో ప్రతిఫలించాలని, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాత సామాను పేరుతో లక్షల్లో సంపాదిస్తూ..ప్రభుత్వ పన్నుకు ఎగనామం..!

- ఆమనగల్లు పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకున్నా విచ్చలవిడిగా స్క్రాప్ దుకాణాలు
- పాత సామాను ముసుగులో లక్షల రూపాయల జీరోదందా కొనసాగుతున్నా అతీగతిలేని అధికారులు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి సుంకం కట్టకుండానే కోట్లు గడిస్తున్న వ్యాపారులు
- సంబంధితశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి జీరో దందాను అరికట్టాలంటున్న స్థానికులు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 19): పట్టించుకునేవారు కరువై ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పాతసామాను కొనుగోలు దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. కాగా ప్రధాన రహదారుల పక్కన, నిర్మానుష్యప్రాంతాల్లో ఏర్పాటుచేసుకుంటున్నారు. ప్రభుత్వానికి ఒక్కపైసా కూడ పన్ను చెల్లించకుండానే జీరో దందా నిర్వహస్తూ కొందరు స్క్రాప్ దుకాణదారులు యేటా లక్షల రూపాయలు వెనుకేసుకుంటున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఒకటి రెండు అనుమతి పొందిన దుకాణాలు మినహా చాలచోట్ల విచ్చలవిడిగా వెలిసిన ఈ దుకాణాలలో పాత ఇనుపసామానుతో పాటు ఖాళీ సీసాలు, పేపర్ ఇతర చెడిపోయిన ప్లాస్టిక్, ఇనుము, ఫైబర్ వస్తువులను నామమాత్రపు ధరలకు కొనుగోలు చేస్తూ వారానికోమారు లారీలు, డిసిఎంల ద్వారా హైద్రాబాద్‌కు తరలించి హోల్‌సెల్‌గా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల మండలంలోని కొన్ని షాపుల నిర్వాహకులు ఒక వాహనం స్క్రాప్‌లోడ్‌ను తరలించి లక్షల రూపాయలు ఆర్జించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పన్నులు చెల్లించకుండానే, ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతి పొందకుండానే పాత ఇనుప సామాను ముసుగులో కొనసాగుతున్న చీకటి దందాను అరికట్టాల్సిన సంబంధితశాఖల అధికారుల తనిఖీలు ఆమనగల్లులో మచ్చుకైనా కానరావడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండ కొనసాగుతున్న స్క్రాప్ దుకాణాలను మూసివేయించేలా చర్యలు చేపట్టాలని ఆమనగల్లు మండల ప్రజలు కోరుతున్నారు.

## వేసవి శిక్షణా శిబిరాల కరపత్రాలు ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 19): వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమిల సంయుక్త ఆధ్వర్యంలో 8 జిల్లాలో నిర్వహించనున్న 30 వేసవి శిక్షణా శిబిరాలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు, వాల్‌పోస్టర్లను శనివారం త్రిదండి చిన్న జీయర్‌స్వామి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు శృతిలయ కల్చరల్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు దార్ల చిత్తరంజన్‌దాస్ తెలిపారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణా శిబిరాల నిర్వహణగురించి చిన్నజీయర్ స్వామికి వివరించడంతో అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ జనరల్ సెక్రెటరీ వనం విజయ్ కుమార్, జోనల్ ఇన్‌చార్జ్‌లు శ్రీరామ్, జంగయ్య, రాజేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారని చిత్తరంజన్‌దాస్ తెలిపారు.

## ఎదిర గ్రామంలో అక్రమ మద్యం పట్టివేత

జిల్లేడు చౌదరిగూడ,జనవరి19(మేజర్ న్యూస్): మండల పరిధిలోని ఎదిర గ్రామంలో అక్రమ మద్యం పట్టివేసినట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు. గ్రామానికి చెందిన ఈడిగి సుధాకర్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం నిలువ పెట్టినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి దాడి చేసి మద్యం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. 132 బీర్లు, 9 విస్కీ బాటిళ్ళు, 109 లీటర్ల మద్యం స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. మద్యం విలువ రూ. 47 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగడం వల్ల అలజడులు జరుగుతున్నాయని అన్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేలుడు పదార్థాలు నిల్వావుంచిన మైన్స్ సూపర్‌వైజర్ అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు



కడ్తాల్ మండలం చల్లంపల్లి శివారులోని సర్వే నెంబర్ 82లోని మెన్స్ లో ఎలాంటి అనుమతి లేకుండ 13 కట్టల డిటోనేటర్లు నిల్వ వుంచిన మైన్స్ సూపర్‌వైజర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఈమేరకు మైన్స్‌లో బ్లాస్టింగ్‌కు వాడేందుకు గత రెండు రోజుల కిందట కేర్ టేకర్ శ్రీనివాస్ ఒక బ్యాగులో డిటోనేటర్లు తెచ్చినట్లు అరెస్ట్ కాబడ్డ సూపర్‌వైజర్ ప్రాథమిక విచారణలో వాంగ్మూలం ఇచ్చారని, శ్రీనివాస్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సి.ఐ వివరించారు. కాగా రిమాండ్‌కు తరలించబడ్డ మైన్స్ సూపర్‌వైజర్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించడం జరిగిందని సి.ఐ శివ ప్రసాద్ తెలిపారు.

## క్రీడలతో స్నేహసంబంధాలు పెంపొందుతాయి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) : క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహసంబంధాలను పెంపొందుతాయని గొల్లపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ముగిసింది. విజేతగా నిలిచిన కొత్తపల్లి టీం సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్ రూ.12వేలు అందజేసి ట్రోఫీని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన కుదుబిద్దిన్ టీంకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ రూ.6వేలు నగదు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు ఆరోగ్యకరమైన జీవితానికి పునాది వేస్తాయని, క్రీడలు శరీరానికి దారుడ్యానికి దోహదపడుతాయన్నారు. నేటి తరం యువత క్రీడారంగంపై ఆసక్తి పెంచుకోవాలని, ఆటలు శరీర దృఢత్వం, సహనశక్తిని పెంచుతాయన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారని, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కందికొండ సత్యంగౌడ్, వార్డు సభ్యులు శ్రీకాంత్, రాజుగౌడ్, గోపాల్, నాయకులు రామకృష్ణా, గ్రామస్థులు, యువకులు తదితరులు ఉన్నారు.




గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 19): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సామాజిక కార్యకర్త మైలవరపు భవాని సేవలను గుర్తించి శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారు సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డును బిర్లా ప్లానిటోరియంలో ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా మైలవరపు భవాని మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు.. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ శక్తిసామర్థ్యాలను సమాజంలో చూపించాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల నగర్ కాలనీలో నూతన కమిటీ ఎన్నిక




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని తిరుమల నగర్ కాలనీ అసోసియేషన్ ఫేస్ 1ఏ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షులు ఆగమయ్య, అధ్యక్షులు యాసాని రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి నరసింహ, జనరల్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసచారి, కోశాధికారి వై వెంకట్ గౌడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ టి. కిరణ్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సైదుల్ యాదవ్, పాండు నాయక్, దయాకర్ రెడ్డి, అంబేద్కర్, సంతోష్ లతో నూతన కార్యవర్గాన్ని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ... కాలనీ సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే తీర్చడానికి ఎంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వసులతోపాటు కార్యవర్గ సభ్యులు అందరు సహకరించాలని అధ్యక్షులు కోరారు.

### ఎల్ ఆర్ ఎస్ సమయం ముగిస్తున్నందున ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద 2020 సంవత్సరంలో వెయ్యి రూపాయల ఫీజు చెల్లించిన వారి యొక్క రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్లు లింకు డాక్యుమెంట్లు సమర్పించాలని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి కోరారు. ఈ నేపథ్యంలో గతంలో 1000 రూపాయలు ఫీజు చెల్లించిన వారు మిగతా ఫీజు చెల్లించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ఇట్టి స్కీం ముగుస్తున్నందున నగరపాలక సంస్థ ప్రజలకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## భవన నిర్మాణ రంగంలో మై గ్రేడ్ కార్మికులను నిలువునా మోసం చేస్తున్న బడా కార్పొరేట్

### కన్స్ట్రక్షన్ కంపెనీల పైన చర్యలు తీసుకోవాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 19):బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బడ కన్స్ట్రక్షన్ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పని చేస్తున్న మై గ్రేడ్ కార్మికులను కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని ఆ కంపెనీ యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశాడుఆదివారం నాడు జరిగిన గండిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించకుండా మైగ్రేడ్ లేబరును అతి తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ వారిని ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారులేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మంచినీళ్లు టాయిలెట్స్ లేక అడ్డాల దగ్గర కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని లేబర్ అధికారులు తక్షణమే అన్ని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడుఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ జిల్లా కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి మహాసభలో పాల్గొని మాట్లాడారుభవిష్యత్తులో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేయాల్సిన కర్తవ్యాలను తీర్మానాలను మహాసభ ఆమోదించినట్లు పర్వతాలు తెలిపారుఈ మహాసభలో మండల నాయకులు స్వామి బాబురావు మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.